ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 027 ఆదివారం 02-08-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

గ్రామాలలో జోరుగా అక్రమ మద్యం విక్రయాలు...



గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్, యామాపూర్, మూలరాంపూర్, బర్తిపూర్, ఏర్దండి, డబ్బా, కేశాపూర్, కోజన్ కొత్తూరు, కోమటి కొండాపూర్ తదితర గ్రామాలలో జోరుగా అక్రమ మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. బెల్ట్ షాప్ ల ద్వారా అక్రమ మద్యాన్ని విక్రయిస్తుండడంతో చుట్టు పక్కల ఇళ్లలోని మహిళలు మందు బాబులతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. రాత్రి అయిందంటే చాలు బెల్ట్ షాప్ ల చుట్టు పక్కలో ఉన్న ఇండ్లలోని మహిళలు బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు అనుమతులు లేకుండా అక్రమ మద్యం విక్రయిస్తున్న సదరు బెల్ట్ షాప్ ల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు. ఈ విషయమై మెట్ పల్లి ఎక్సైజ్ సీఐ వినోద్ రాథోడ్ ను మరియు ఎస్సై సందీప్ రావు ను ఫోన్ ద్వారా వివరణ కోరడానికి సీనియర్ జర్నలిస్ట్ గూడ రమేష్ శనివారం ఫోన్ చేయగా ఇద్దరూ అధికారులు ఫోన్ కాల్ లిఫ్ట్ చేయకపోవడం విశేషం..

ఆగస్టు 15 నుంచి కొత్త పెన్షన్లు..



(హైదరాబాద్)

తెలంగాణ రాష్ట్రంలో కొత్త పింఛన్ల పంపిణీని ఆగస్టు 15 నుంచి ప్రారంభించాలనే నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నారు. ఈ పింఛన్లు ముఖ్యంగా తలసేమియా, సికిల్ సెల్ ఎనిమియా బాధితుల కోసం ప్రత్యేకంగా అందించబడనున్నాయి. ఈ విషయాన్ని పంచాయతీ రాజ్ శాఖపై గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో వెల్లడించారు. ముఖ్యమంత్రి, బాధిత కుటుంబాలకు ఉపశమనం కలిగించేందుకు ఈ పింఛన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అర్హులైన బాధితులను గుర్తించి, వెంటనే పింఛన్ల పంపిణీ ప్రక్రియను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వితంతు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులందరికీ కూడా పింఛన్లు మంజూరు చేయాలని సీఎం సూచించారు. దివ్యాంగులు చనిపోయినప్పుడు వారి భార్యలకు ఆలస్యం లేకుండా వెంటనే పింఛన్లు అందించాలనే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

మండల స్థాయిలో అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు ఎంపీడీవోలు బాధ్యత వహించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. మండల పరిషత్తు సమావేశాలను 45 రోజులకు ఒకసారి నిర్వహించాలని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఆహ్వానించాలని తెలిపారు. ఈ సమావేశాలు గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు సహాయపడతాయని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామానికి తారు రోడ్డు నిర్మాణం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. పంచాయతీ కార్యాలయాలు గ్రామ జనాభా ఆధారంగా వర్గీకరించి నిర్మించాలనే ఆదేశాలు కూడా ఇచ్చారు.. పారిశుద్ధ్య పనులు, ఇతర అంశాలకు సంబంధించి కార్యదర్శులు పూర్తి స్థాయిలో బాధ్యత వహించాలని సీఎం తెలిపారు.ఇందిరమ్మ చీరల పంపిణీకి సంబంధించి నాణ్యత విషయంలో రాజీపడొద్దని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో తాగు నీటి సరఫరాలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామీణ తాగు నీటి సరఫరా, హైదరాబాదు వాటర్ బోర్డ్, ఇరిగేషన్ అధికారులు సమన్వయ సమావేశాలు నిర్వహించాలి. తాగు నీటికి ప్రాధమికత ఇవ్వాలని ఆయన తెలిపారు. గ్రామీణ తాగు నీటి పథకాల పరిధిలో పనిచేసే వారికి వేతనాలు కచ్చితంగా ఐదో తేదీలోపు అందించాలనే ఆదేశాలు ఇచ్చారు. కోటి మంది మహిళలకు పంపిణీ చేయాల్సిన ఇందిరమ్మ చీరలు ఆకట్టుకునే డిజైన్‌లో ఉండాలని, నాణ్యత విషయంలో ఎటువంటి రాజీపడొద్దని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిజైన్ల రూపకల్పనలో నిఫ్ట్ విద్యార్థులను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

గొల్లపెల్లి మండలంలో రూ.74 లక్షలతో విద్యుత్ తీగల సిఫ్టింగ్ పనులకు శ్రీకారం : మంత్రి అడ్లూరి



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో 11 కేవీ, 33 కేవీ విద్యుత్ తీగల సిఫ్టింగ్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలిసి పనులను ప్రారంభించి, వాటి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, గొల్లపెల్లి మండల కేంద్రంలో విద్యుత్ సౌకర్యాల మెరుగుదల కోసం సుమారు రూ.74 లక్షలతో విద్యుత్ తీగల సిఫ్టింగ్ పనులను చేపట్టినట్లు తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం సుమారు రూ.4 కోట్లను మంజూరు చేసిందని, అందులో గొల్లపెల్లి మండలానికే దాదాపు రూ.2.3 కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల సర్పంచులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పెండింగ్ లో ఉన్న సాగునీటి పనులు పూర్తి చేస్తాం.. ధర్మపురి నియోజకవర్గ గోదావరి పక్కనే ఉన్నప్పటికీ గత ప్రభుత్వ కాలంలో రైతులకు అవసరమైన సాగునీటి పనులను పట్టించుకోలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. శనివారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభం పల్లి గ్రామంలోని చెరువును మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ధర్మపురి నియోజకవర్గంలోని రైతుల అవసరాలకు ఉపయోగపడే సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని అన్నారు. నియోజకవర్గంలో కీలకమైన రోళ్ళ వాగు ప్రాజెక్టు అంచనాలు పెంచి ప్రాజెక్టు పూర్తి చేయకుండా వదిలేశారని అన్నారు. అక్కపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు కాగితాలకే పరిమితం అయ్యిందని మంత్రి ఆరోపించారు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా రోళ్ళ వాగు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తున్నామని అక్కపల్లి లిఫ్ట్ పనులు పూర్తి చేసి 2027 జనవరి 27 వరకు నీటిని ఎత్తిపోస్తామని మంత్రి హామీ ఇచ్చారు. స్తంభంపల్లి లిఫ్ట్ పనులు పూర్తి చేయడంతో పాటు స్తంభంపల్లి చెరువు మత్తడి మరమ్మత్తు, తుమ్మల వెదల్పు మరమ్మతుకు రూ. 5 లక్షల కేటాయిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. గొల్లపల్లి మండలంలోని యశ్వంతరావుపేట చెరువు పూడికతీత పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మేడారం రిజర్వాయర్ నుండి ముంజంపల్లి, మారేడుపల్లి గ్రామాలకు సాగునీటిని అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు. బొమ్మరెడ్డిపల్లి కొత్తపల్లి వరకు కాల్వ పనులు పూర్తి చేస్తామని నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీటిని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి వివరించారు.

హౌసింగ్ బోర్డ్ సమస్యలపై మేయర్‌ను కలిసిన తోట సాగర్..



ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

తమ కాలనీ సమస్యలు పరిష్కరించాలంటూ 7వ డివిజన్ బీజేపీ నేత తోట సాగర్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ను శనివారం కలిసి హౌసింగ్ బోర్డ్ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు కలిశారు. కరీంనగరంలోని మహాశక్తి ఆలయంలో మేయర్ కొల గాని శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్ నెంబర్ – 2, శివాలయం ఏరియా రోడ్డు, లోతోట్టు ప్రాంతాల వర్షపు నీరు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి సంవత్సరం ఆయా ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవడంతో ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని మేయర్ దృష్టికి తీసుకు వచ్చారు. సానుకూలంగా స్పందించిన మేయర్ త్వరలో పర్యటించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

రామ్‌నగర్‌లో కరీంనగర్ 2 టౌన్ పోలీసుల విస్తృత “కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్”..



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ క్రైం)

ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా కరీంనగర్ 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్‌నగర్ ప్రాంతంలో విస్తృత కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ (సముదాయ సంప్రదింపుల కార్యక్రమం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (లా అండ్ ఆర్డర్) వెంకటరమణ, టౌన్ ఏసీపీ వెంకటస్వామి మరియు ×× టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి నేతృత్వంలో పోలీస్ సిబ్బంది పాల్గొని స్థానిక ప్రజలతో నేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అధికారులు మాట్లాడుతూ వివిధ అంశాలపై ప్రజలకు కీలక సూచనలు చేశారు:

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత: సైబర్ మోసగాళ్ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత లింక్‌లను క్లిక్ చేయవద్దని, ఓటీపీ (ఓటీపీ) లేదా బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. ఒకవేళ మోసపోయినట్లయితే వెంటనే 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

మాదకద్రవ్యాల (డ్రగ్స్) నిర్మూలన: గంజాయి, మత్తు పదార్థాల వినియోగం మరియు అక్రమ రవాణా వల్ల యువత జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో వివరించారు. కాలనీల్లో ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

రహదారి భద్రత: పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని విజ్ఞప్తి చేశారు.

వాహనాల తనిఖీలు -- పత్రాల పరిశీలన: కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా రామ్‌నగర్ ప్రాంతంలో ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ తదితర పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం చలానాలు విధించి జరిమానాలు విధించారు. ప్రజలు అన్ని వాహన పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకొని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

సీసీ కెమెరాల ఏర్పాటు: నేరాల నివారణలో ‘నేను సైతం’ ప్రాజెక్ట్ కింద ప్రతి కాలనీ, వీధి మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భద్రతను మరింత మెరుగుపరుచుకోవచ్చని అధికారులు తెలిపారు. పోలీసులు మరియు ప్రజల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి, కాలనీవాసులలో భద్రతా భావాన్ని పెంపొందించడానికే ఇటువంటి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు.. మూడురోజులు ట్రాఫిక్ ఆంక్షలు..

(హైదరాబాద్)

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర సందర్భంగా నగరంలో మూడు రోజులపాటు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్టు పెట్టారు. ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర నేపథ్యంలో ఆగస్టు 2 నుంచి 4వ తేదీ వరకూ ఆలయం చుట్టూ 2 కిలోమీటర్ల పరిధిలో ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేయనున్నారు. పొగాకు బజార్, సుభాష్ రోడ్, హిల్ స్ట్రీట్ రోడ్లను తాత్కాలికంగా మూసివేయనున్నట్లు తెలిపారు. జనరల్ బజార్ నుంచి మహంకాళి ఆలయం వైపు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. అలాగే ప్యాట్నీ, ప్యారడైజ్, రాణిగంజ్, ఘాస్ మండి, బైబిల్ హౌస్, కర్బాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ ను మళ్లించనున్నారు. ఆలయానికి వెళ్లే మరికొన్ని రూట్లను కూడా క్లోజ్ చేయనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

పార్కింగ్ కోసం హరిహర కళాభవన్, మహబూబ్ కాలేజీ, సీఎంఆర్ మాల్, వెస్లీ కాలేజ్, జింఖానా గ్రౌండ్, స్వప్నలోక్ తో పాటు మొత్తం 14 ప్రత్యేక పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్యాట్నీ నుంచి ట్యాంక్ బండ్ వెళ్లే వాహనాలను ప్యారడైజ్, క్లాక్ టవర్ మీదుగా మళ్లించనుండగా.. ప్యారడైజ్ నుంచి ఎంజీ రోడ్ వెళ్లే వెహికల్స్ ను సింధీ కాలనీ మీదుగా డైవర్ట్ చేయనున్నారు. ఆర్టీసీ బస్సులకు సైతం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఆంక్షలను గమనించి ప్రయాణికులు సహకరించాలని పోలీసులు కోరారు.



2లో

అస్తమించిన ఉద్యమ అరుణతార... ప్రజా క్షేత్రంలో చెరగని ముద్ర వేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి

ఉద్యమాగ్నికి సమిధై ప్రజా సేవకే అంకితమై: పెద్ది సుదర్శన్ రెడ్డి అమరస్మృతి

అస్తమించిన ఉద్యమ అరుణతార... ప్రజా క్షేత్రంలో చెరగని ముద్ర వేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి

ఉద్యమాగ్నికి సమిధై ప్రజా సేవకే అంకితమై: పెద్ది సుదర్శన్ రెడ్డి అమరస్మృతి



తెలంగాణ రాష్ట్ర సాధన మహోద్యమంలో తనదైన వీరముద్ర వేసి, ప్రజాస్వామ్య విలువలకు నిలువెత్తు రూపంగా నిలిచిన సీనియర్ రాజకీయ ధురీణుడు, నర్సంపేట మాజీ శాసనసభ్యుడు, భారత రాష్ట్ర సమితి (భారాస) సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి ఆకస్మిక మరణం ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు యావత్ తెలంగాణ రాజకీయ యవనికను తీవ్ర దిగ్భ్రాంతికి, అశ్రు నయనాల విషాదంలోకి తోసివేసింది. హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో గత ఐదు రోజుల పాటు తీవ్ర గుండెపోటుతో మృత్యువుతో పోరాడి, 2026 జులై 31న ఆయన అమరులవడంతో తెలంగాణ మలిదశ ఉద్యమ మలిసంధ్యలో ఊపిరిలూదిన ఒక బలిష్టమైన ఉద్యమ స్వరం నిశ్శబ్దమైపోయింది. మృత్యువును సైతం లెక్కచేయక, ఉద్యమ కాలంలో కల్వకుంట్ల చంద్రశేఖరరావు వెంటే నీడలా నడిచి, తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలను జనబాహుళ్యంలోకి శరవేగంగా తీసుకెళ్లిన ఈ ధీరోదాత్త నాయకుడి నిష్క్రమణ భారాస శ్రేణులకే కాకుండా, తెలంగాణ సమున్నత ఉద్యమ చరిత్రకు పూడ్చలేని తీరని లోటుగా మిగిలిపోయింది. కాకతీయ సామ్రాజ్య వీరభూమి అయిన తెలంగాణ గడ్డపై 1974, ఆగస్టు 6న వరంగల్ గ్రామీణ జిల్లా, నల్లబెల్లి మండలంలోని నల్లబెల్లి గ్రామంలో రాజిరెడ్డి, అమృతమ్మ దంపతులకు కష్టజీవులైన వ్యవసాయ కుటుంబంలో పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మించారు. సొంత ఊరిలోనే ప్రాథమిక విద్యను అభ్యసించి, 1991లో వరంగల్ లోని చారిత్రాత్మక మహబూబియా పంజాథన్ కళాశాల నుండి ఇంటర్మీడియట్ విద్యను దిగ్విజయంగా పూర్తిచేశారు. వ్యక్తిగత జీవితంలో ఆయనకు స్వప్నతో పరిణయం జరగ్గా, వారికి కుమారుడు నిధర్షన్ రెడ్డి, కుమార్తె ధర్మిష్ఠ రెడ్డి ఉన్నారు. చిన్ననాటి నుంచే ప్రజా సమస్యలపై విశేషమైన స్పందన కలిగిన సుదర్శన్ రెడ్డి, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా స్వీయ రాజకీయ ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. ఆ తర్వాతి కాలంలో దుగ్గొండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రజాబాటలో నడుస్తూ, 2001లో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) ఆవిర్భావ పిలుపు ఇవ్వగానే ఆ స్వరాన్ని తన ఆత్మస్వరంగా భావించి ఉద్యమ తీర్థం పుచ్చుకున్నారు. నాటి స్థానిక సంస్థల ఎన్నికల్లో 'రైతు నాగలి' గుర్తుపై నల్లబెల్లి జెడ్పీటీసీగా ఘనవిజయం సాధించి, జిల్లా పరిషత్‌లో టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ప్రజా సమస్యలపై సింహగర్జన చేశారు.

అక్కడి నుండి ఆయన రాజకీయ సమ్మోహన ప్రస్థానం అత్యంత క్రియాశీలకంగా విస్తరించింది. 2004 డిసెంబరులో జిల్లా పార్టీ కన్వీనర్‌గా, 2005 చివర్లో రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన పెద్ది, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా సుదీర్ఘంగా ఎనిమిది సంవత్సరాల పాటు ఉద్యమాగ్నికి సమిధగా మారుతూ పార్టీని నడిపించారు. 2006 నుండి 2014 వరకు పార్టీ పొలిటికల్ బ్యూరో సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ కేసీఆర్ కుటుంబానికి, పార్టీ అధిష్టానానికి అత్యంత నమ్మకమైన సేనాధిపతిగా నిలిచారు. ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన 'మహాగర్జన' లాంటి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బహిరంగ సభల ఆర్గనైజింగ్ శ్రమ అంతా సుదర్శన్ రెడ్డి నాయకత్వంలోనే నిర్విఘ్నంగా సాగింది. వరంగల్ కేంద్రంగా సాగిన ప్రతి ప్రతిఘటన సభకు, నిరసన ప్రదర్శనకు ఆయనే స్వయంగా సారథ్యం వహించారు.

ఉద్యమం ఉధృత రూపం దాల్చిన 2009--2014 మధ్య కాలంలో విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వివిధ ప్రజా సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి నడిపించడంలో ఆయన అమోఘమైన వ్యూహ చతురతను ప్రదర్శించారు. నాటి సమైక్య పాలకుల నిరంకుశ అణచివేతలను, అర్ధరాత్రి అరెస్టులను లెక్కచేయకుండా, వందలాది పోలీసు కేసులను ఎదుర్కొంటూ కూడా ఉద్యమ క్షేత్రంలో ఏమాత్రం వెనుకంజ వేయలేదు. తెలంగాణ సాధన అనేది కేవలం భౌగోళిక సరిహద్దుల కోసం జరుగుతున్న పోరాటం కాదని, అది నాలుగు కోట్ల ప్రజల స్వయంపాలనా ఆత్మగౌరవ ప్రతీక అని ప్రతీ వేదికపై ఉద్వేగభరితంగా ప్రసంగించేవారు. ఎలక్టోరల్ రాజకీయాల పూర్వాపరాలను పరిశీలిస్తే, 2014 తొలి సార్వత్రిక ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుండి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన సుదర్శన్ రెడ్డి, తీవ్ర పోటీ మధ్య సమీప స్వతంత్ర అభ్యర్థి దొంతి మాధవ రెడ్డి చేతిలో 18,376 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. ఆ పరాజయానికి కృంగిపోకుండా ప్రజాక్షేత్రంలోనే నిలబడి, తెలంగాణ పౌర సరఫరాల సంస్థ (సివిల్ సప్లైస్ కార్పొరేషన్) ఛైర్మన్‌గా నామినేటెడ్ పదవిలో విశేష సేవలందించారు. అనంతరం 2018 తెలంగాణ ముందస్తు శాసనసభ ఎన్నికల్లో అదే నర్సంపేట నుంచి మునుపటి ప్రత్యర్థి కాంగ్రెస్ నాయకుడు దొంతి మాధవ రెడ్డిపై 16,949 ఓట్ల భారీ మెజారిటీతో తిరుగులేని విజయం సాధించి తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణ శాసనసభలో అత్యంత కీలకమైన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) సభ్యుడిగా ప్రజాధన వినియోగంపై సమర్థవంతమైన పర్యవేక్షణ సాగించారు. 2023 ఎన్నికల సమరంలో ఓటమి చవిచూసినప్పటికీ, ప్రజలతో ఆయన పెనవేసుకున్న పేగుబంధం ఎన్నడూ తెగిపోలేదు.

నర్సంపేట రూపురేఖలను మార్చడంలో ప్రజాప్రతినిధిగా ఆయన వేసిన ముద్ర చిరస్మరణీయమైనది. సాగునీటి రంగానికి పూర్వవైభవం తెచ్చేలా మిషన్ కాకతీయ ద్వారా వందలాది చెరువుల పునరుద్ధరణ, గ్రామీణ రహదారుల విస్తరణ, విద్యా-వైద్య రంగాల బలోపేతానికి ఆయన శ్రమించారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా అర్ధరాత్రయినా స్పందించే ఆర్ద్రత, సామాన్య కార్యకర్తను సైతం పేరు పెట్టి పిలిచే ఆత్మీయత ఆయన ప్రత్యేకతలు. రాజకీయాల్లో సిద్ధాంత శత్రువులు ఉండవచ్చని, కానీ మానవ సంబంధాలు, ప్రజాస్వామ్య విలువలు ప్రాణప్రదమని నమ్మి ఆచరించిన విశాల హృదయుడు ఆయన. ఆయన ఆకస్మిక నిర్యాణ వార్త వినగానే ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట ప్రాంతం ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయింది. భారాస అధినేత కేసీఆర్, కేటీఆర్, మాజీ మంత్రులతో పాటు వివిధ రాజకీయ పార్టీల అధినేతలు, ప్రజాప్రతినిధులు ఆయన భౌతికకాయానికి అశ్రునివాళులు అర్పించారు. స్వరాష్ట్ర కల నెరవేరిన తర్వాత కూడా ఉద్యమ స్ఫూర్తిని, సామాజిక బాధ్యతను వీడకూడదని నిరంతరం తపించిన పెద్ది సుదర్శన్ రెడ్డి జీవితం అక్షరాలా ఒక ఉద్యమ పాఠ్యాంశం. వేలాది మంది అమరవీరుల త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణలో, ఆ ఆశయాలను గుండెల్లో పదిలంగా దాచుకుని చివరి శ్వాస వరకు జనం కోసమే పరితపించిన పెద్ది సుదర్శన్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన వెలిగించిన ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ ప్రజల గుండెల్లో, చరిత్ర పుటల్లో అమరజ్యోతిలా ఎప్పటికీ వెలుగుతూనే ఉంటుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494

మెట్‌పల్లిలో తల్లిపాల వారోత్సవాలు..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్



జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో శనివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంహౌహారాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కావడం జరిగింది ఈరోజు నుండి ఏడో తారీఖు వరకు ఈ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది..

అందులో భాగంగా ఈరోజు మెట్టుపల్లి పట్టణం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల బేయర్వాబా మిషన్ హాస్పిటల్ లో గర్భిణీలకు తల్లులకు సిడిపిఓ పద్మ గారు బిడ్డ పుట్టిన గంటలోపు పిల్లలకు ముర్రు పాలు పట్టించాలి పిల్లలకు ఫీడింగు ఎలా ఇవ్వాలి బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలి ఇతర ఎలాంటి పదార్థాలు బిడ్డ కు పెట్టకూడదు తల్లి పిల్లల ఆరోగ్యం పై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని తల్లులకు గర్భిణీలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఫ్శిబా సూపర్వైజర్ ప్రతిభ అంగన్వాడీ టీచర్స్ పద్మ లక్ష్మి నజీమా వనజ సుమ ఈ కార్యక్రమంలో తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

కరీమాబాద్ బీరన్న స్వామికి ప్రత్యేక పూజలు

ఆలయంలో బీరన్న స్వామికి తిరుగువారం



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ నగరంలోని కరీమాబాదులో గల కురుమ కులస్తులకు ఇలవేల్పు అయినటువంటి శ్రీ బీరన్న స్వామి కి కురుములు ప్రతి సంవత్సరము తొలి ఏకాదశి పండుగ రోజు కురుములు బీరన్న స్వామికి బోనాల పండుగ నిర్వహిస్తారు ఈ సందర్భంగా తిరుగు వారంగా ఈరోజు శ్రీ భీరన్న స్వామి దేవాలయంలో కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కురుమ కుల సంఘ కమిటీ కోశాధికారి నరిగె లక్ష్మణ్ మాట్లాడుతూ ఈరోజు ఆలయంలో తిరుగు వారం కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు కోరే కుమారస్వామి, బండారి రాజేశ్వర్, మాజీ ప్రధాన కార్యదర్శి మురికి రాజు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

అన్నా బాహు సాటే జయంతి ఆ మహనీయునికి ఘన నివాళులు..

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్



నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని చేత నగర్ గ్రామంలో శనివారం రోజున అన్నా బాహు సాటే జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు వారు మాట్లాడుతూ ప్రజా రచయితగా గుర్తింపు పేదలు దళితులు కార్మికుల జీవితాలను ప్రతిబింబిస్తూ గొప్ప రచయితగా ఖ్యాతి పొందారు దళితుల విముక్తికి అంబేద్కర్ గారి ప్రేరణను మార్గమే శరణ్యమని ఆయన గ్రహించారు.తన ప్రసిద్ధ ఫకీరా నవలను కూడా ఆయన బాబాసాహెబ్ అంబేద్కర్ గారి అచంచలమైన త్యాగాలకు అంకితం ఇచ్చారు ఈ భూమి పండే పురాణాలలోని శేషనాగు తలపై నిలబడలేదు అనాగరిక కార్మికుల మరియు దళితుల అచేతుల శ్రమపై నిలబడింది అని అన్నా బాహు సాటే గారు చెప్పారు దళిత సాహిత్యానికి పునాది దళిత సాహిత్య ఉద్యమానికి బలమైన దిశను చూపిన ప్రముఖుల్లో ఒకరిగా నిలిచారు కార్మికుల హక్కుల కోసం పోరాటం కార్మికులు బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం ఉద్యమించారు సమాజంలో కుల వివక్ష ఉన్నంత కాలం దేశానికి నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించదని ప్రతి ఒక్కరికీ చట్టబద్ధమైన సమాన హక్కులు మరియు గౌరవం లభించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం సాధ్యమవుతుందని ఆయన అంతర్జాతీయ వేదికలపై పునరుద్ఘాటించారు కష్టాల్లో పుట్టినా ప్రతిభతో ప్రపంచం గుర్తించే స్థాయికి ఎదగవచ్చని తన జీవితంతో నిరూపించిన మహనీయుడు అని చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ యాదవ్ ,కురాడే సునీల్, నర్సింలు, సంజు, రాజేష్, రాజు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంట సాగు యాజమాన్యాలపై అవగాహన



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాప్ రిపోర్ట్ జగిత్యాల

రైతులు తమ వివిధ రకాల పంటలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు, ఆరుతడి పంటలు, సాగు యాజమాన్య పద్ధతులపై జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలంలోని కొత్తపేట, రాజారాంపల్లి, పాతగూడూర్, సూరారం గ్రామల్లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర, కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త "డా. ఎ. విజయ్ భాస్కర్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంట పొలాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించి వరి , ప్రత్తి ,పసుపు , అనుములు, కూరగాయలు, మొక్కజొన్న పంటలలో అనుసరించాల్సిన సాగు యాజమాన్య పద్ధతుల గురించి తెలుపుతూ, పొలం లో నిలిచిన నీటిని తీసివేయాలని అన్నారు.వరి నాట్లు వేసేటప్పుడు కాలిబాటలు నిర్వహణతో పాటు, ముదిరిన మొక్కల పై భాగాన్ని కత్తిరించడం ద్వారా మంచి పెరుగుదల మరియు చీడపీడల నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతులు ఆరుతడి చిరుధాన్యాలు , కంది , ఆయిల్ పామ్, కూరగాయ పంటలను వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేశ్ , వ్యవసాయ విస్తరణ అధికారిణి మౌనిక, లావణ్య, సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, గోపాల్,రామారావు, మల్లారెడ్డి,శంకరయ్య, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మంత్రి వాక్యాలపై బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారం..

పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్..





డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

వర్షాల కారణంగా దెబ్బతిన్న నేషనల్ హైవే సర్వీస్ రోడ్డు కల్వర్టును మంత్రి వివేక్ వెంకటస్వామి పరిశీలించిన సందర్భంగా మంత్రి చేసిన వాక్యాలను వక్రీకరించి బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ మనుగడ కోసం తప్పుడు ప్రచారం ఫోటోలకు ఫోజులిస్తున్నారంటూ అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని గత ప్రభుత్వ పాలనలో జాతీయ రహదారికి అప్రోచ్ రోడ్డు ఎందుకు నిర్మించలేదని కమిషన్ల కోసమే రోడ్డు పనులు నిలిపివేశారని ప్రజలకు నిజాలు చెప్పే ధైర్యం బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్ దామక శిరీష కూతురు ప్రభాకర్ భీమ మల్లేష్ మాజీ కౌన్సిలర్ పొలం సత్యనారాయణ పట్టణ ఉపాధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి సృజన ప్రధాన కార్యదర్శులు గోపు రాజం వేల్పుల సత్యనారాయణ సోషల్ మీడియా ఇంచార్జి బొద్దుల ప్రేమ్ సాగర్ కార్యదర్శులు కూనరపు శివ పైడాకుల శ్రీనివాస్ రాపాక రాజు బైరా మల్లేష్ శ్రీనివాస రావు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుర్రం అనిల్ కుమార్ నాయకులు దామక రమేష్ వెంకటేష్ చంద్రయ్య లింగయ్య కనుకుంట్ల కనకయ్య కనకం వెంకటేష్ సంపత్ రంజిత్ కుమార్ లచ్చులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలలో వైద్య సదుపాయాల విస్తరణకు కృషి

ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్ట్ జగిత్యాల

జగిత్యాల పట్టణ మోతేరోడ్డు పార్టీ కార్యాలయంలో శని వారం జగిత్యాల పట్టణానికి చెందిన 80 మంది లబ్ధిదారు లకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 80 లక్షల60 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శనివారం అందజేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి తో బీద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక చేయూత అన్నారు.రాష్ట్రం లో అత్యధిక సీఎం సహాయ నిధి చెక్కులు జగిత్యాల కు మంజూరు కు కృషి చేస్తానని పేర్కొన్నారు.రాష్ట్రంలో జిల్లా నడిబొడ్డున ఉన్న ఏకైక మెడికల్ కళాశాల జగిత్యాల

మెడికల్ కళాశాలకు అవ సరమైన 600 పడకల కన్నా జగిత్యాల మెడికల్ కాలేజీ కి మాత్రం 800 పైగా పడకలు అందుబాటులో ఉండ నున్నాయి. డిప్లమా ఇన్ ఈసీజీ, డయాలసిస్ ట్రైనింగ్ పారామెడికల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.నర్సింగ్ కళాశాల తో స్టాఫ్ నర్సులు అందు బాటులో ఉన్నారు.వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు, మాతా శిశు ఆసుపత్రి ప్రారంభం నాడు మాజీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నీ ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. రాష్ట్రంలో ఏకైక ట్రామా సెంటర్ జగి త్యాలకు మొదటిది రానుం ది. రాష్ట్రం ప్రతి పాదనలు కేంద్రానికి పంపడం జరిగింది.

పాత బస్టాండ్ లో ట్రామా వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. ప్రభుత్వ ఆసు పత్రిలో డయాలసిస్ పెంచాం. పారామెడికల్ కోర్సులు ఇంకా పెంచుతాం. ట్రామా సెంటర్ ఏర్పాటు తో రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర చికిత్స అంది ప్రాణా పాయం తప్పుతుందన్నారు. జగిత్యాల లో వైద్య సదు పాయాల విస్తరణ కోసం కృషి చేస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు గాజంగి నంద య్య, ఏ ఎం సి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, టి పి సి సి సెక్రటరీ బండ శంకర్, కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ ముజీబ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ లు గిరి నాగభూషణం గోలి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్, నాయకులు సమీండ్ల శ్రీనివాస్, అడువల లక్ష్మణ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్, కౌన్సిలర్ లుఅరవ లక్ష్మీ రాజు,దయల చంద్ర కళ శంకర్,జిల్లా,పట్టణయూత్ అధ్యక్షులు భీరం రాజేష్ శరత్, కౌన్సిలర్ లు,మాజీ కౌన్సిలర్ లు,పట్టణ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ఈవో

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట



వరంగల్ నగరంలో గల రంగసాయిపేట వాస్తవ్యులైన ఎలుగు కృష్ణ ఈ రోజు శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి దేవస్థానం అనగా బొమ్మల గుడి కరీమాబాద్ నందు ఈవో గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా ఏలుగు కృష్ణ గారికి శాలువాతో సత్కరించడం జరిగింది. ఆలయ ప్రధాన పూజారి శంకర్ శర్మ గారు వేద ఆశీర్వచనాలు అందించారు ఈ కార్యక్రమంలో ఇటికాల అశోక్, ఎలుగు వీరస్వామి. ఉప్పునూతల శివకుమార్ మాచర్ల లక్ష్మణ్ పాల్గొనడం జరిగింది

తక్షణ శక్తికి చెరకు రసం

3లో

మీరు రోజూ తాగే టీ, కాఫీలలో వీటిని కలిపి తాగండి..




రోజూ చాలా మంది ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి మళ్లీ రాత్రి నిద్రించే వరకు కూడా టీ లేదా కాఫీలను తెగ తాగేస్తుంటారు. అయితే టీ, కాఫీలను మోతాదులో తాగితే ఆరోగ్యకరమే అయినప్పటికీ వీటిని మరీ అతిగా సేవిస్తే మాత్రం ఆరోగ్యానికి హాని జరుగుతుంది. టీ, కాఫీలను అతిగా సేవించడం వల్ల అనేక అనర్థాలు సంభవిస్తాయి. అయితే ఇలా జరగకుండా టీ, కాఫీలను తాగాలంటే మీరు రోజూ తాగే వాటిలో పలు మసాలా దినుసులను కలుపుకోవాలి. ఇవి మన వంట ఇంట్లోనే ఉంటాయి. మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మీరు రోజూ తాగే టీ లేదా కాఫీలలో ఈ మసాలా పదార్థాలను కలిపి తాగితే రుచికి రుచి లభించడంతోపాటు ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. ఈ మసాలా పదార్థాలను టీ లేదా కాఫీలలో కలపడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. ఆరోగ్యంగా కూడా సరిగ్గా ఉంటుంది.

అల్లం, దాల్చిన చెక్క..: మీరు రోజూ తాగే టీ లేదా కాఫీలో అల్లం కలిపి తాగండి. అల్లాన్ని వేసి అవి తయారు చేసి తాగండి. అల్లంలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి రోగాల నుంచి మనల్ని రక్షిస్తాయి. ముఖ్యంగా అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీని వల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. దాల్చిన చెక్కను కూడా టీ, కాఫీలలో కలిపి సేవించవచ్చు. దీన్ని మరిగించాల్సిన పనిలేదు. కాస్త పొడి వేసుకుని కలిపి తాగినా చాలు, ప్రయోజనం ఉంటుంది. దాల్చిన చెక్కలోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాల్చిన చెక్కలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. కనుక ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

పుదీనా ఆకులు..: పుదీనా ఆకులను కూడా టీ లేదా కాఫీలో వేసి మరిగించి తాగవచ్చు. పుదీనా ఆకుల్లో మెంథాల్ ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థకు దోహదం చేస్తుంది. వ్యాధులు రాకుండా మనల్ని రక్షిస్తుంది. పుదీనాను తీసుకుంటే జీర్ణక్రియ సైతం మెరుగు పడుతుంది.జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనంలభిస్తుంది. ఆయుర్వేద పరంగా తులసికి ఎంతో ప్రాధాన్యత ఉంది. తులసి ఆకుల్లో మన రోగ నిరోధక శక్తిని పెంచే గుణాలు ఉంటాయి. కనుక టీ లేదా కాఫీలో తులసి ఆకులను వేసి మరిగించి తాగవచ్చు. ఈ పానీయాలను సేవిస్తే రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే గులాబీ పువ్వుల రెక్కలతోనూ టీ, కాఫీ తయారు చేసి తాగవచ్చు. వీటిల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధులు రాకుండా చూస్తాయి.

యాలకులు..: యాలకులతోనూ టీ లేదా కాఫీ తయారు చేసి తాగవచ్చు. ఈ పానీయాలు ఇలా చేస్తే ఎంతో రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. అలాగే సోంపు గింజలను కూడా టీ లేదా కాఫీలో వేసి మరిగించి తీసుకోవచ్చు. వీటిల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగు పరుస్తాయి. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో ఇమ్యూనిటీ పెరుగుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇలా పలు రకాల మసాలా పదార్థాలను మీరు రోజూ తాగే టీ, కాఫీలలో వేసి మరిగించి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది.



పురుషుల్లో శృంగార సామర్థ్యాన్ని పెంచే ఔషధం ఇది..

అరటి పండ్లు అంటే చాలా మందికి ఇష్టమే. ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటారు. ధర కూడా తక్కువగానే ఉంటుంది. అరటి పండ్లలోనూ అనేక వెరైటీలు ఉంటాయి. అయితే కేవలం అరటి పండ్లే కాదు.. అరటి పువ్వు కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అరటి పువ్వును కొందరు కూరగా వండుకుని తింటుంటారు. ఇది ఎంతో రుచిగా ఉంటుంది. అరటి పువ్వులో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. అరటి పువ్వును ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పువ్వులో విటమిన్లు ఎ, సి, ఇ ఉంటాయి. పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, ఐరన్, జింక్ సమృద్ధిగా ఉంటాయి.

కంటి చూపు సమస్యకు..: అరటి పువ్వులో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్ల సమస్యలను తగ్గిస్తుంది. కళ్లలో శుక్లాలు రాకుండా చూస్తుంది. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. అరటి పువ్వులో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఇన్ఫెక్షన్లు రాకుండా చూస్తుంది. ఈ పువ్వులో ఉండే విటమిన్ ఇ చర్మాన్ని రక్షిస్తుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. అరటి పువ్వులోని విటమిన్ ఇ పురుషులకు ఎంతో మేలు చేస్తుంది. తరచూ అరటి పువ్వును తింటే పురుషుల్లో శృంగార సామర్థ్యం పెరుగుతుంది. శృంగారంలో చురుగ్గా పాల్గొంటారు. ఒత్తిడి, ఆందోళన, నీరసం, అలసట తగ్గుతాయి.

ఎముకల ఆరోగ్యానికి..: అరటి పండు కన్నా అరటి పువ్వులోనే పొటాషియం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్త ప్రసరణ సరిగ్గా అయ్యేలా చేస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ నియంత్రణలో ఉంటుంది. బీపీ ఉన్నవారు తరచూ అరటి పువ్వును తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. అరటి పువ్వులో ఉండే క్యాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పువ్వులోని మెగ్నిషియం కండరాల పనితీరుకు సహకరిస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు తరచూ అరటి పువ్వును తింటే మేలు జరుగుతుంది. అరటి పువ్వులో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఈ పువ్వులోని జింక్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. శిరోజాలు, గోర్లకు సంరక్షణను అందిస్తుంది.

జీర్ణ వ్యవస్థకు..: అరటి పువ్వులో క్వర్సెటిన్, కాటెకిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరానికి కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులురాకుండా అడ్డుకోవచ్చు. అరటి పువ్వులో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అరటి పువ్వును తరచూ తింటే జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. మలబద్దకం తగ్గుతుంది. ఈ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్‌లెవల్స్‌నతగ్గిస్తాయి. టైప్ 2 డయా బెటిస్ ఉన్నవారు తరచూ ఈ పువ్వును కూరగా వండుకుని తింటే ఎంతో మేలు జరుగుతుంది. దీంతో డయాబెటిస్ నియంత్రణలో ఉం టుంది. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారికి కూడా ఈ పువ్వు ఎంతో మేలు చేస్తుంది. దీంతో రక్త నాళాల్లో ఉండేఅడ్డంకులుతొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.ఇలాఅరటి పువ్వుతోఅనేకలాభాలను పొందవచ్చు.

వేసవిలో రోజూ తేనెను తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?



అన్ని కాలాల్లాగే వేసవి కాలంలోనూ మనకు అనేక అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. కారం, మసాలాలు అధికంగా ఉండే ఆహారాలను తినకూడదు. ఒక వేళ తింటే జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా అసిడిటీ, కడుపులో మంట వస్తుంటాయి. ఇవే కాకుండా పలు ఇతర అనారోగ్య సమస్యలు కూడా మనకు వేసవిలోవస్తుంటాయి. అందువల్ల ఈ సీజన్‌కు తగినట్లుగా మనం ఆహారాలను తింటూ ఉండాలి. మనం తినే ఆహారాలు మన ఆరోగ్యాన్ని పరిరక్షించేవి కూడా అయి ఉండాలి. దీంతో ఓవైపు అనారోగ్య సమస్యలను తప్పించుకుంటూనే మరోవైపు పోషకాలను కూడా పొందవచ్చు. ఇక వేసవిలో తీసుకోవాల్సిన ఆహారాల్లో తేనె కూడా ఒకటి. వేసవిలో మన శరీరం సహజంగానే వేడికి గురవుతుంది. దీని బారి నుంచి తప్పించేందుకే కాక ఈ సీజన్‌లో తేనెను తీసుకోవడం వల్ల మనం అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

చర్మ సంరక్షణ..: వేసవి కాలంలో రోజూ తేనెను ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. తేనె మన శరీరాన్ని చల్లబరుస్తుంది. ఒక గ్లాస్ నీటిలో కాస్త తేనె కలిపి తాగితే శరీరంలోని వేడి బయటకు పోయి శరీరం చల్లగా మారుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్త పడవచ్చు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఉదయం ఈ నీళ్లను సేవిస్తే రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. ఎంత పనిచేసినా అలసట రాదు. నీరసం కూడా ఉండదు. ఇక ఈ సీజన్‌లో మన శరీరం పొడిబారిపోతుంది. కొందరికి చర్మం ఈ సీజన్‌లోనే పగులుతుంది. అలాంటి వారు తేనెను తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. తేనె చర్మానికి సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. దీంతో చర్మం ఎల్లప్పుడూ తేమగా ఉంటుంది. పొడిబారదు, పగలదు. తేనెతో ఫేస్ ప్యాక్‌లు కూడా వేసుకోవచ్చు. దీంతో ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి.

నిద్రలేమి..: రాత్రి పూట మీకు నిద్ర సరిగ్గా పట్టడం లేదా.. అయితే తేనెను తీసుకుంటూ ఉంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. తేనెలో ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. అందువల్ల తేనెను తీసుకుంటే ఇది మన శరీరంలో సెరొటోనిన్, మెలటోనిన్‌గా మారుతుంది. ఇది నిద్రను ప్రోత్సహించే హార్మోన్. కనుక రాత్రి పూట తేనెను తీసుకుంటే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర వస్తుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల తేనె మనల్ని బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి రక్షిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఇన్ఫెక్షన్లు తగ్గేలా చేస్తుంది.

అధిక బరువుకు..: తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని వాపులు, నొప్పుల నుంచి రక్షిస్తాయి. చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. దీంతో సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి రక్షణ లభిస్తుంది. తేనె వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా మారుతుంది. కోల్పోయిన ద్రవాను తిరిగి పొందుతుంది. వేసవిలో ఇది ఎంతో మేలు చేస్తుంది. శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. ఎండ దెబ్బ తగలదు. అలాగే అధిక బరువును తగ్గించడంలోనూ తేనె అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే గోరు వెచ్చని నీటిని ఒక గ్లాస్ తీసుకుని అందులో రాస్త తేనె వేసి కలిపి తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. గొంతు సమస్యలు ఉన్నవారు తరచూ తేనెను తీసుకుంటుంటే సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా వేసవిలో తేనెను రోజూ తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

తక్షణ శక్తికి చెరకు రసం



కూల్‌డ్రింక్స్‌కి బదులు చెరకు రసం తాగితే ఎంతో మేలు. చెరకు రసం అలసట, నిస్సత్తువను తగ్గించి తక్షణ శక్తిని అందిస్తుంది. చెరకులో పిండిపదార్థాలు, ఫైబర్, పొటాషియం, జింక్, ఫాస్ఫరస్, క్యాల్షియం, ఐరన్ లాంటి మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. విటమిన్-ఎ, బి, సి కూడా మెండుగా ఉంటాయి. దీంతో చెరుకు రసం క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో ప్రొటీన్ స్థాయిలు పెరుగుతాయి. %-% మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా మంచిది. అలాగే క్రమం తప్పకుండా చెరకు రసం తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులోని ఫ్లేవనాయిడ్స్, యాంటీఆక్సిడెంట్లు, ఇతర ఫెనోలిక్ కాంపౌడ్స్ వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకుంటాయి.

చెరకు రసం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

ఎక్కువ వద్దు: అయితే కొంతమంది చెరకురసం ఆరోగ్యానికి మేలు చేస్తుందని.. ఎక్కువగా తాగుతారు. ఒకేసారి రెండు గ్లాసుల కంటే ఎక్కువ చెరకు రసం తాగితే.. ఆరోగ్యానికి హాని జరిగే ప్రమాదం ఉంది.చెరకు రసం అధికంగా తీసుకోవడం వల్ల విరేచనాలు, మలబద్ధకం, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంది. అలాగే 20 నిమిషాల కంటే ఎక్కువసేపు నిల్వ ఉంచింది తాగకూడదు. ఒకవేళ తాగితే శరీరానికి మంచిది కాదు. నిల్వ ఉన్న చెరుకురసం ఆక్సీకరణ చెంది, కడుపు నొప్పి, వాంతులు, కళ్లు తిరగడం వంటి సమస్యలకు కారణమవుతుంది. కాబట్టి తాజాగా చేసిన చెరకు రసం తాగడం మంచిది. చెరకు రసంలో పొలికోసనాల్ అధికంగా ఉంటాయి. పొలికోసనాల్ అధికంగా ఉండటం వల్ల నిద్రలేమి సమస్య వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్య ముదిరితే..

మానసిక సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. చెరకు రసంలో కేలరీలు, చక్కెర పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎక్కువగా తీసుకుంటే బరువు త్వరగా పెరుగుతారు. బరువును అదుపులో ఉంచుకోవాలంటే.. రోజుకు ఒక గ్లాసు చెరకు రసం మాత్రమే తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చెరకులో ఉండే పొలికోసనాల్ రక్తాన్ని పలుచగా చేస్తాయి. దీని వల్ల రక్తం గడ్డకట్టదు.

రోజూ కొబ్బరినూనెను తీసుకుంటే ఇన్ని లాభాలు ఉన్నాయా..?



కొబ్బరినూనెను చాలా మంది జుట్టు సంరక్షణ కోసం ఉపయోగిస్తుం టారు. కొబ్బరినూనె శిరోజాలకు ఎంతో మేలు చేస్తుంది. కొబ్బరినూ నెను రాయడం వల్ల జుట్టు మృదువుగా మారుతుంది. కాంతివంతంగా తయారవుతుంది. శిరోజాలు సహజసిద్ధమైన నిగారింపును సొంతం చేసుకుంటాయి. చుండ్రు తగ్గుతుంది. జుట్టు చివర్లు చిట్లిపోవడం నుంచి బయట పడవచ్చు. శిరోజాలకు చక్కని పోషణ లభించి ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. అయితే వాస్తవానికి కొబ్బరినూనె మనకు కేవలం శిరోజాల సంరక్షణకే కాదు, పలు ఇతర ఆరోగ్య ప్రయోజనా లకు కూడా పనిచేస్తుంది. కొన్ని ప్రాంతాల వాసులు కొబ్బరినూనెను సేవిస్తుంటారు. కొబ్బరినూనెలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కొబ్బరినూనెను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలను పొందవచ్చు. పలు వ్యాధుల నుంచి బయట పడవచ్చు. అన్ని రకాల చర్మ సమస్యలకు..: బాగా పండిన కొబ్బరి నుంచి నూనెను తీస్తారు. కొబ్బరికాయలు వాస్తవంగా చెప్పాలంటే పండ్ల జాతికి చెందుతాయి. కొబ్బరి నూనె చర్మాన్ని సహజసిద్ధంగా తేమగా మారుస్తుంది. మీరు రోజూ తినే ఆహారంలో ఒక టీస్పూన్ కొబ్బరినూ నెను చేర్చుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. కోల్డ్ ప్రెస్డ్ విధానంలో తయారు చేసిన కొబ్బరినూనెలో పోషకాలు అధికంగా ఉంటాయి. రిఫైన్ చేయబడిన కొబ్బరినూనెను ఉ పయోగించకూడదు. కొబ్బరినూనెలో యాంటీ ఆక్సిడెంట్లు, పాలిఫినాల్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఈ నూనెలో మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉ ంటాయి. కొబ్బరినూనె యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబి యల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల కొబ్బరినూనెను వాడితే అన్ని రకాల చర్మ సమస్యలు తగ్గుతాయి.

పోషకాలు అధికం..: శిరోజాల సంరక్షణకు కొబ్బరినూనె ఎంతో ఉ పయోగపడుతుంది. కొబ్బరినూనెను వాడితే జుట్టుకు కలిగే నష్టాన్ని నివారించవచ్చు. దంతాలు, చిగుళ్ల సంరక్షణకు కూడా కొబ్బరినూనె పనిచేస్తుంది. 1 టేబుల్ స్పూన్ (11 గ్రాములు) కొబ్బరినూనె ద్వారా సుమారుగా 99 క్యాలరీల శక్తి లభిస్తుంది. 11 గ్రాములు కొవ్వు, 9.5 గ్రాముల శాచురేటెడ్ కొవ్వులు, 0.7 గ్రాముల మోనో అన్‌శాచు రేటెడ్ కొవ్వులు, 0.2 గ్రాముల పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. కొబ్బరినూనెలో ఉండే మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల గజ్జి, తామర, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలకు కొబ్బరినూనె అద్భుతంగా పనిచేస్తుంది.

గుండె ఆరోగ్యానికి..: రోజూ రాత్రి పూట నిద్రకు ముందు ఒక టీస్పూన్ కొబ్బరినూనెను సేవిస్తుండాలి. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీంతో మరుసటి రోజు సుఖ విరేచనం అవుతుంది. జీర్ణాశయంలో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. పెద్ద పేగు శుభ్రంగా మారుతుంది. మలబద్దకం తగ్గుతుంది. అలాగే కొబ్బరినూనెను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ, అజీర్తి ఉండవు. కొబ్బరినూనెలో ఉండే అన్ శాచురేటెడ్ కొవ్వులు కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు పనిచేస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అధిక బరువు తగ్గాలనుకునే వారికి ఈ నూనె ఎంతగానో పనిచేస్తుంది. కొబ్బరినూనెలో ఉండే మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్లు శరీర మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఇలా కొబ్బరినూనెను తీసుకుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

ఆగష్టు 7న బెంగళూరులో జరిగే ఓబీసీ 11వ మహాసభను విజయవంతం చేద్దాం..



ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ రూరల్

కరీంనగర్ పట్టణంలోని దుర్షేడ్ గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో గ్రామపంచాయతీ కార్యా లయం ముందు శనివారం బీసీ మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు దేవరకొండ సంతోషి లక్ష్మి మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, బుర్ర హరీష్ గౌడ్, ఆరవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కపిల్ మాధవ్, జిల్లా బీసీ సంఘం నాయ కులు రాచమల్ల రాజు దొగ్గలి శ్రీధర్ కలసి ఆగస్టు 7నహలో బీసీ ఛలో బెంగుళూరులో జరిగే అఖిలభారత జాతీయ ఓబీసీ 11వ మహాసభలను విజయవంతం చేయాలని గోడ పత్రికలను శనివారం ఆవిష్కరించారు.

అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి మాట్లా డుతూ ఆగస్టు 7న కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో నిర్వహించే అఖిలభారత జాతీయ ఓబీసీ 11వ మహా సభకు దేశవ్యాప్తంగా వేలాది మంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్న సభకు దేశ వ్యాప్తంగా బీసీ కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర ప్రభు త్వాన్ని సాయిని తిరుపతి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా రేపు జరగబోయే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో డిలిమిటేషన్, మహిళా బిల్లును పార్లమెంటులో ఆమోదించుకోవాలని చూస్తోందని దాన్ని ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్లో వ్యతి రేకించి ఆమోదించకుండా అడ్డుకోవాలని సూచించారు.

బీసీ సంక్షేమ సంఘం జాతీ య అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమిస్తా మని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగే అఖిలభారత జాతీయ ఓబిసి 11వ మహాసభలను కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులతో పాటు మహిళా నాయకురాళ్ళు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఓబీసీ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

ఇల్లు కూలిన కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసిన టిడిపి పట్టణ అధ్యక్షుడు వాసల సంపత్



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి గత రెండు రోజుల క్రితం భారీ వర్షాలతో వెంకటేశ్వర టెంపుల్ మూడో వార్డులో కనకమ్మ అనే పేద మహిళ ఇల్లు కూలడంతో ప్రాణాపాయం నుండి బయట పడ్డదని విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు బి. సంజకుమార్ ఆదేశాల మేరకు నిత్యవసర సరుకులు ఇచ్చి వారి కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. అదేవిధంగా స్థానిక ఎమ్మార్వో మంత్రి కూడా సందర్శించారు.ప్రభుత్వం నుండి ఏదైనా ఆర్థిక సహాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మాసాల.సంపత్. ఎండి షరీఫ కారం రాజు జూపాక సంధ్య మేకల సుగుణ బొబ్బరి భాగ్య పారుపల్లి శ్రీను కోడిపెల్లి రాజయ్య రమాదేవి నరసమ్మ అహల్య పుష్ప ప్రశాంత్ స్వప్న జ్యోతి ఉమా తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం అని కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు విద్యానగర్ 19వ వార్డును సందర్శించి అక్కడి ప్రజలు డ్రైనేజీ కరెంటు రోడ్ల విషయమై తెలియజేయడం జరిగిందని టిడిపి పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్ అన్నారు. డ్రైనేజీలు రోడ్లు అదేవిధంగా కరెంటు సమస్యను ఈ ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్నారని స్థానిక కమిషనర్ ను కలిసి వివరించగా కమిషనర్ స్పందించి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

బండి రమేష్ కార్యాలయంలో పౌర్ణమి జన్మదిన వేడుకలు..




ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి కూకట్‌పల్లి

కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉ పాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తమ కార్యాలయ సిబ్బందిలోని పౌర్ణిమ జన్మదిన సందర్భంగా ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, పౌర్ణిమ ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వర్యం, విజయాలతో నిండిన సుఖసంతోషాల జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఆమె కోరుకున్న ప్రతి లక్ష్యం నెరవేరి, జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం పౌర్ణిమ, బండి రమేష్‌నిమర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, మిఠాయిలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, రామారావు, రమణ, కామినేని వాసు, అస్లాం, శ్రీనివాస్, మహేష్, నాగార్జున, అరుణ్, బాలరాజు, సృజన్, పర్వేట్, సంధ్య, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొని పౌర్ణిమకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

అన్ని దానాలకన్న అన్నదానం మిన్న

మాజీ జెడ్పిటిసి డాక్టర్ అయిల రమేష్

జన్మదినాన్ని పురస్కరించుకొని వికలాంగులకు అన్నదానం చేసిన తాటిపల్లి భూపతి..



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్పదని సుల్తానాబాద్ మాజీ జెడ్పిటిసి డాక్టర్ అయిల రమేష్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తాటి పెల్లి భూపతి పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలోని వికలాంగులకు అన్నదానం మరియు పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన అయిల రమేష్ మాట్లాడుతూ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా హంగులు, ఆర్భాటాలకు పోకుండా పేదలకు, మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవాభావాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా తాటిపల్లి భూపతి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్, శివనాత్రి ప్రసాద్ , రమేష్ , జర్నలిస్టులు కత్తర్ల చందర్, ముంజ శ్రీనివాస్, పెగడ మధు, బోయిరి అశోక్, స్నేహితులు నందాల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో తల్లిపాల వారోత్సవాలు..

గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులు మాట్లాడుతూ గర్భిణీలకు మరియు బాలింతలకు ముర్రు పాల ప్రాముఖ్యతను, తల్లి పాలలో ఉండే పోషకాల గురించి వివరించారు. అప్పుడే జన్మించిన శిశువుకు మొదటిసారి తల్లి ఇచ్చే ముర్రు పాలు శిశువుకు అమృతంతో సమానం అని, వాటిలో ఉ ండే పోషకాల ద్వారా శిశువుకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు ఇందిర, ప్రమీల, రాధ, మంజుల, రాజకళ, రమాదేవి, భాగ్యలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



ధర్మసాగర్ కాలనీ భూమిని పరిశీలించిన ఆర్డీవో..

గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ధర్మసాగర్ కాలనీలో సర్వే నెంబర్ 440 లో ప్రభుత్వ భూమిని శనివారం మెట్ పల్లి ఆర్డీవో నరసింహారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో నరసింహారావు మాట్లాడుతూ ఇండ్ల స్థల పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులు ఉంటే విచారణ చేసి ఇండ్ల స్థల పట్టాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



ఛలో ఢిల్లీ పోస్టర్ విడుదల : సాకే నరేష్..



(మంద గంగాధర ప్రత్యక్ష సాక్షి బ్యూరో అనంతపురం)

బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఛలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సాకే నరేష్ మాట్లాడుతూ ఆగస్టు 5, 6 తేదీలలో బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఢిల్లీ లోని కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుంది. ప్రధాన డిమాండ్స్: ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్స్ కల్పించాలి, బీసీ లకు చట్టసభల్లో రిజర్వేషన్స్ కల్పించాలి, బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్స్ కల్పించాలి, కేంద్రంలో మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీ చేతివృత్తి కులాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, సామాజిక న్యాయం, ఉపాధి కేంద్రాలు, రైతులు, కార్మికుల సమస్యలు, న్యాయవాదిలకు రక్షణ చట్టం అమలు చేయాలని, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి తదితర సమస్యలపై ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుంది సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాది రంగనాయకులు, బీసీ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ స్వామి, జిల్లా కార్యదర్శి కె. నరేష్, గోపాల్, ప్రకాష్, శ్రీనివాసులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గోమాతను పూజిద్దాం గోవులను రక్షిద్దాం..



ప్రత్యక్ష సాక్షి జగిత్యాల టౌన్

జగిత్యాల జిల్లా కేంద్రంలోని 09 వార్డ్ శాంతి నగర్ లో శ్రీ సుదర్శన గోశాల ఆధ్యా త్మిక క్షేత్రం లో శుక్రవారం రాత్రి గోపూజ, భజన కార్యక్రమం నిర్వహించారు. వ్యవస్థాపకాచార్య శ్రీ మాన్ శ్రీ జగన్నాథం చక్రపాణి ఆచార్య స్వామి (భరద్వా జస) సమస్త లోకానికి క్షేమం జరగాలని పాడి పంటలు విశేషంగ వృద్ధి చెందాలని కోరుకుంటు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమములో జక్కని రాజేశం, ఉప్పుగండ్ల మనో హర్ రెడ్డి, ఉప్పుగండ్ల రాజ గోపాల్ రెడ్డి,ముకుంద్ లాల్ బొందుకూరి శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు.

ఎంపీవోకు ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి

గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలో వివిజీరాం జీ ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ విధులు నిర్వహిస్తున్నారని శనివారం మండల ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ అధ్యక్షులు కర్కా సుమన్ ఆధ్వర్యంలో ఎంపీఓ రామకృష్ణ రాజు కు వినతి పత్రం అందజేశారు. ఏపీఓ, టీఏ. ఇసి, సిఓ లు జెఏసి గా ఏర్పాటు చేసుకుని చేస్తున్న నిరసన కార్యక్రమాలకు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎలాంటి సంబంధం లేదని, ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ విధులలో కొనసాగుతున్నారని వినతి పత్రంలో కోరారు. దయచేసి మాకు లాగిన్ ఇచ్చినట్లయితే అయితే మేము డిమాండ్ తీసుకొని జలసిరి. వనమహోత్సం. ఇందిరమ్మ ఇండ్లు తదితర పనులు యధావిధిగా కొనసాగిస్తామని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ సభ్యులు బన్న పోచయ్య, ప్రభాకర్, నల్ల రాజన్న, రాజేందర్, తిమ్మని అంజయ్య, వంశీ, నరేందర్, బాషా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర అథ్లెటిక్స్ మీట్‌కు విద్యార్థి ఎంపిక..

గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన బి. జశ్వంత్ జగిత్యాల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విశేష ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మీట్‌కు ఎంపికయ్యాడు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్16 బాలుర జావెలిన్ త్రో విభాగంలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు హన్మకొండ యూఎన్ఎస్ స్టేడియంలో జరగనున్నాయి. ఈ సందర్భంగా జశ్వంత్ రాష్ట్ర స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఇబ్రహీంపట్నం గ్రామానికి మరియు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న మాట్లాడుతూ జశ్వంత్ విజయం పాఠశాలకు గర్వకారణమని, రాష్ట్రస్థాయి పోటీలలోనూ పతకం సాధించి పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థిని రాష్ట్ర స్థాయికి తీర్చిదిద్దిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాజును ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు.



కదంబ పూలతో శివుడికి పూజలు..



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణంలోని పాత బజార్ లో గల శ్రీ శివాలయం లో శనివారం అల్లంకి లింగమూర్తి పద్మావతి, పల్లఅనిల్ వాణి దంపతులు స్వామి వారికి అభిషేకం జరిపించి అనంతరం కదంబ పూలతో ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమం ను ఆలయ అర్చకులు వల్ల కొండ మఠం రమేష్ జరిపించినారు, అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ తో పాటు శివాలయం భక్త బృందం స్వామివారిని దర్శించుకున్నారు..

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com